


# రికార్డు గరిష్ఠానికి వాణిజ్య లోటు



ట్రంప్ సుంకాల దెబ్బకు భారత మొత్తం వస్తు ఎగుమతులు కూడా అక్టోబరు నెలలో 11.8 శాతం పతనమై 3,438 కోట్ల డాలర్లకు (రూ.3,04,572 కోట్లు) తగ్గాయి. పసిడి, వెండితో...

ట్రంప్ సుంకాల దెబ్బకు భారత మొత్తం వస్తు ఎగుమతులు కూడా అక్టోబరు నెలలో 11.8 శాతం పతనమై 3,438 కోట్ల డాలర్లకు (రూ.3,04,572 కోట్లు) తగ్గాయి. పసిడి, వెండితో పాటు పత్తి, ఎరువులు, సల్ఫర్ దిగుమతులు అనూహ్యంగా పెరగడంతో మొత్తం దిగుమతులు కూడా 16.63 శాతం ఎగబాకి 7,606 కోట్ల డాలర్లకు (రూ.6,73,815 కోట్లు) చేరాయి. దీంతో గత నెల వాణిజ్య లోటు (ఎగుమతి ఆదాయం, దిగుమతి వ్యయానికి మధ్య వ్యత్యాసం) రికార్డు గరిష్ఠ స్థాయి 4,168 కోట్ల డాలర్ల (రూ.3,69,243 కోట్లు)కు పెరిగింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరుతో ముగిసిన 7 నెలల్లో భారత ఎగుమతులు కేవలం 0.63 శాతం వృద్ధితో 25,425 కోట్ల డాలర్లు, దిగుమతులు 6.37 శాతం పెరుగుదలతో 45,108 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. దాంతో వాణిజ్య లోటు 19,682 కోట్ల డాలర్లకు పెరిగింది.

# పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. దిగి వచ్చిన బంగారం ధరలు..

ఇటీవలి కాలంలో భారీగా పెరుగుతున్న బంగారం ధర ప్రస్తుతం స్థిరీకరణకు గురవుతోంది. బంగారం ధరలో తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా మన దేశంలో బంగారం ధరల్లో స్థిరీకరణ జరగడమే ఈ తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది.

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. దిగి వచ్చిన బంగారం ధరలు..

కొన్ని రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధర మంగళవారం కిందకు దిగి వచ్చింది. ఈ రోజు (నవంబర్ 18) మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో %స్త్రశీశీసతీవ్‌బతీఅం% వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 660కి చేరింది (Gold price in Hyderabad). నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ. 1,740 తగ్గింది.



ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 350కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ. 1,600 తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లలో తగ్గుదలకు అనుగుణంగా మన దేశంలో బంగారం ధరల్లో స్థిరీకరణ జరగడమే ఈ తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది (%శ్రీఅజవ స్త్రశీశ్రీస తీఞ్‌వం%). ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 810కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 500కి చేరుకుంది.

ఇక, వెండి ధరల్లో కూడా భారీ తగ్గుదల నమోదైంది. కేజీకి 5,000 రూపాయల మేర వెండి ధర తగ్గింది (Silver rate updates). హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 70, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 62, 000గా ఉంది.

# వరుస లాభాలకు బ్రేక్.. నష్టాల్లో సూచీలు




రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా హెచ్చరించడం కూడా మదుపర్లలో ఆందోళన నింపుతోంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ ప్రస్తుతం నష్టాల్లో కదలా డుతున్నాయి.గత ఆరు సెషన్లుగా లాభాలను ఆర్జిస్తూ వస్తున్న దేశీయ సూచీలు మంగళవారం నష్టాల బాట పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా సూచీలను కిందకు లాగుతున్నా యి. రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై 500 శాతం పన్నులు విధిస్తా మని అమెరికా హెచ్చరించడం కూడా మదుపర్ల లో ఆందోళన నింపుతో ంది. ఈ నేపథ్యం లో సెన్సెక్స్, నిఫ్టీ ప్రస్తుతం నష్టాల్లో కదలాడుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 320 పాయింట్ల నష్టంతో 84, 630 వద్ద కొనసాగు తోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతా నికి 108 పాయింట్ల లాభంతో 25, 904 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఫెడరల్ బ్యాంక్, హడ్కో, హీరో మోటోకార్ప్, హిం దుస్థాన్ ఏరోనాటిక్స్, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి కేన్స్ టెక్నాలజీస్, హిందుస్థాన్ జింక్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, డాబర్ రెడ్, వేదాంత మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 284 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.62గా ఉంది.

# తల్లి ఆరోగ్యమే.. బిడ్డకు రక్ష



స్త్రీకి తల్లి కావడానికి మించిన అదృష్టం మరోటి లేదు. బిడ్డకు జన్మనిచ్చినంత మాత్రాన సరిపోదు. ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే ఆనందం. ఆ బిడ్డ చిన్న లోపంతో జన్మించినా తల్లిదండ్రులు తల్లడిల్లిపోతారు. నెలలు నిండక ముందే పుట్టిన బిడ్డలకు ఈ సమస్యలు ఎక్కువ. కాబట్టి గర్భం దాల్చినప్పటి నుంచి బంగారు కలలుగనే స్త్రీలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే.. తొమ్మిది నెలలూ కడుపులో మోసి, పండంటి బిడ్డను కనొచ్చు! శిశువు ఆరోగ్యం, ఆనందం అంతా తల్లిచేతుల్లోనే ఉందంటున్నారు డాక్టర్ నితాషా బగ్గ.సాధారణ గర్భధారణ కాలం తొమ్మిది నెలలు (నలభై వారాలు). అంటే పిండం తల్లి కడుపులో తొమ్మిది నెలల పాటు ఉంటుంది. నవమాసాలు నిండిన తర్వాత ప్రసవిస్తే పుట్టిన బిడ్డను 'ఫుల్ టర్మ్ బేబీ' అంటారు. నెలలు నిండిన శిశువు కనీస బరువు 2.5 కేజీలు. ఇలా జరగకుండా 24 నుంచి 37 వారాల మధ్యలో ప్రసవిస్తే పుట్టిన బిడ్డను 'ప్రీ మెచ్యూర్ బేబీ' అంటారు. ఈ శిశువుల బరువు 500 గ్రాముల నుంచి 2 కిలోల వరకు ఉంటుంది. నెలలు నిండకముందే ప్రసవానికి పలు కారణా లున్నాయి. గర్భిణికి, పిండంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నెలలు నిండకముందే ప్రసవం జరుగుతుంది.

గర్భిణి ఆరోగ్యం క్షీణిస్తే గర్భంలో పెరుగుతున్న పిండం కూడా ఆరోగ్యంగా ఉండదు. పిండం ఎదుగుదల (శరీర నిర్మాణం)లో లోపాలు తలెత్తుతాయి. పిండంలో అవయవాలు సరిగా వృద్ధి చెందవు. మెదడు, గుండె, ఊపిరితిత్తులు వంటి ప్రధాన అవయవాలలో లోపాలుంటాయి. వీటి వల్ల నెలలు నిండక ముందే ప్రసవం జరుగుతుంది. ఫలితంగా పుట్టిన శిశువు అవయవ లోపాలు, అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

పిండ అనారోగ్య సమస్యలు

- ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్ (పి.ఆర్.ఒ.ఎమ్.) సమస్య
- పిండానికి రక్త సరఫరా తగ్గిపోవడం
- పిండం ఎదుగుదల మందగించడం
- ఉమ్మనీరు ఆరోగ్యకరంగా లేకపోవడం
- ఉమ్మనీరు ఉండాల్సిన పరిమాణం కంటే అధికంగా లేదా తక్కువగా ఉండటం

ప్రీమెచ్యూర్ బేబీ పుడితే..

ప్రీమెచ్యూర్ ప్రసవం జరిగితే.. పుట్టిన శిశువుని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో ఉంచి, చికిత్స చేస్తారు. గర్భం దాల్చినప్పటి నుంచి లెక్కించి, 34 వారాలు ఎప్పటికి పూర్తవుతాయో అప్పటి వరకు ఎన్ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తారు. ఇది తల్లి కడుపులోని గర్భసంచి లాంటిదే. బిడ్డకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా బయటి వాతావరణం నుంచి రక్షణ కల్పిస్తుంది. తల్లి నుంచి పోషకాలు అందినట్టే ఇందులోనూ బిడ్డకు అవసరమైన పోషకాలను అందిస్తారు. కృత్రిమంగా ప్రొటీన్‌లు ఇవ్వడం వల్ల శిశువులో ఎదుగుదల క్రమంగా మొదలవుంది. ఆ సమయంలో శిశువు శరీరంలోని గుండె, మెదడు, ఊపిరితిత్తులు వంటి అవయవాలను స్కాన్ చేసి, వాటి ఎదుగుదలను పరీక్షిస్తారు.




